తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
1 అక్టోబర్ 2025





డప్పు, డోలు, కొమ్ము, కోయ కళాకారుల ప్రదర్శనలు ఈ ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిన మహిళలు, స్థానిక కళాకారుల సమన్వయంతో ఈ ర్యాలీ సాంస్కృతిక వైభవానికి అద్దం పట్టింది. దసరా సంబరాలకు శోభ తెచ్చిన ఈ బతుకమ్మ ఉత్సవం, తెలంగాణ సంస్కృతికి పట్టం కట్టింది. మహిళలు ఉత్సాహంగా పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. డప్పు, డోలు శబ్దాలతో వీధులు మార్మోగగా, కోయ కళాకారుల సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి.



# ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ సంబురం

## ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన

### హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు



**హైదరాబాద్,సెప్టెంబర్ 30(జనం సాక్షి):** సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంట్టాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే... బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల

➤లోపలి పేజీలో



## అల్వాల్‌లో దుర్గామాతను దర్శించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు

**అల్వాల్, సెప్టెంబర్ 30(జనంసాక్షి):** అల్వాల్‌లో లక్ష్మి కళామందిర్ ఎదురుగా బెంగాలీ సమాజం వారు ప్రతిష్ఠించిన దుర్గామాత మండపాన్ని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు సోమవారం సందర్శించారు. భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గామాత ఆశీర్వాదం కోరుకున్నారు. నిర్వాహకులతో మాట్లాడి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాంస విక్రయాలు జరిపితే కఠిన చర్యలు

**తాండూరు సెప్టెంబర్ 30(జనంసాక్షి)** పట్టణంలో మాంసం విక్రయవ్యాపారులకు, దుకాణదారులకు మున్సిపల్ అధికారులు నోటీసులు అందించారు. అక్టోబర్ 2 గాంధీజయంతిని పురస్కరించుకుని మాంస విక్రయాలు జరపరాదని నోటీసులో పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణంలోని మటన్, చికెన్, చేపలు, పశువుల మాసం విక్రయ వ్యాపారులతో పాటు పలు హొటల్ యజమానలకు కూడా నోటీసులు అందించారు. గాంధీ జయంతి రోజు ఎవరైనా మాంసం విక్రయాలకు పాల్పడితే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటీసులో హెచ్చరించారు.



## మణికొండ మున్సిపాలిటీలో వాహన పూజలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్30(జనం సాక్షి) :** విజయదశమి పండుగను పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీ వాహనాలకు పూజలు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అహ్మద్ షా ఖాన్, ఇతర నాయకులు యాలాల నరేష్, కిరణ్ కుమార్, ముత్యాలు, రవికాంత్ రెడ్డి, సిద్దప్ప, బీరప్ప, డీఈ శివ సాయి, డిఈ సంజయ్, మేనేజర్ శ్రీధర్, మున్సిపల్ అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.



## బతుకమ్మ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

- మహిళలతో కలిసి అడి పాడిన పైలెట్
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

తాండూరు సెప్టెంబర్ 30(జనంసాక్షి) బతుకమ్మ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు పట్టణం సాయిపూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీప నర్సింలు ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే

➤లోపలి పేజీలో

## భక్తిశ్రద్ధలతో సద్దుల బతుకమ్మ





**రాజేంద్రనగర్, సెప్టెంబర్30(జనం సాక్షి) :** మణికొండ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. పంచవటి కాలనీలో జరిగిన ఈ బతుకమ్మ వేడుకల లో మహిళలు తమ తమ ఇంటి వద్ద తీరొక్క పూలతో పేర్చి అలంకరించిన బతుకమ్మలతో ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల హిల్స్ కాలనీ లో సద్దుల బతుకమ్మ పండులో మహిళలు ఆడి పాడారు.

## సద్దుల బతుకమ్మ అమ్మవార్ల నిమజ్జనం కోసం.. పత్తికుంట చెరువులో పూర్తి ఏర్పాట్లు చేయాలి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్30(జనం సాక్షి) :** రాజేంద్రనగర్ పత్తికుంట చెరువులో సద్దుల బతుకమ్మ, పండుగ అనంతరం అమ్మవార్ల విగ్రహాల నిమజ్జనాల ఏర్పాట్లు అసంతృప్తిగా ఉన్నాయని బిజెపి నాయకులు జిహెచ్ఎంసి లోని అధికారుల ద్వారా రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి ఉప కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ లు స్థానిక బిజెపి నాయకులతో కలిసి అధికారులకు పత్తికుంట చెరువులో వినాయక నిమర్జనం జరిగి నెల రోజులు గడుస్తున్న వినాయక విగ్రహాల మట్టిని తొలగించక పోవడంతో మురుగు నీటితో సద్దుల బతుకమ్మలు నీటిలో వదలడానికి మహిళలకు ఇబ్బందిగా మారిందని దీనిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ, దుర్గామాత నిమజ్జనం కొరకు ముందుగానే అధికారులకు విన్నవించిన ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నారని ఈ విషయం రాజేంద్రనగర్ ఎఈఈ కి, అదేవిధంగా డిఈఈ నరేందర్ గౌడ్ కి విన్నవించినా ఫలితం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సద్దుల బతుకమ్మ, అమ్మ వాళ్ళ నిమజ్జనాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు కోరని సదానందం, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్, ఎస్సీ మోర్చా డివిజన్ కార్యదర్శి కవిత, సురేందర్ యాదయ్య, శివకుమార్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఘర్షణతో స్నేహితుడి హత్య

**రాజేంద్రనగర్, సెప్టెంబర్30(జనం సాక్షి) :** మద్యం మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణతో తో యువకుడి హత్యకు దారి తీసింది. నార్సింగ్ పోలీసుల ప్రకారం షాద్నగర్ కు చెందిన మృతుడు కాశారాం యాదగిరి (24) నార్సింగి కోకాపేట డబుల్ బెడ్ రూమ్ వద్ద ఉంటూ వెల్డింగు వృత్తి చేసుకుంటూ జీవనం గడిపేవాడు. మంగళవారం ఉదయం 2 గంటలకు యాదగిరి స్నేహితులైన అఫ్రోజ్, నవాజ్ లతో కలిసి పీకల్లోతు మద్యం తాగారు. మద్యం మత్తులో ఘర్షణ చెలరేగింది, మనస్పర్ధానికి గురైన అఫ్రోజ్, నవాజులు యాదగిరి పై వెంట తెచ్చుకున్న కత్తి తో విచక్షణారహితంగా స్నేహితుడైన యాదగిరిని పొడిచారు. యాదగిరి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు స్పందించి పోలీసులకు ఫిర్యాదు అందించడంతో వెంటనే స్పందించిన నర్సింగ్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

## దేవ నవరాత్రి ఉత్సవాల్లో ఎంపీఆర్



**ఉప్పల్ సెప్టెంబర్ 30 (జనంసాక్షి):** దేవి నవరాత్రుల సందర్భంగా ఇందిర నగర్ శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్,ఐకాన్ యూత్ అసోసియేషన్ ఇందిర నగర్ ,గంగా లక్ష్మి, భవాని దేవాలయం ఇందిర నగర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో రఫిక్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,అంబికా,గాయత్రి గౌడ్,శోభ,పూస సత్తన్న, దివిటీ మల్లయ్య,సవుల శ్రీను,గూడమని భాస్కర్,మనోహర్, మధు, తరుణ్, చరణ్, వేణు మాధవ్, మణి ధర్.షాగా శ్రీధర్, బుల్లెట్ అశోక్, పంతులూరి భాస్కర్, చింటు, నవీన్, సలీం. సురేందర్,స్వామి,రమణ, మధు ,బాలు ,అంగల్ల సందీప్,సాయి,తదితరులు పాల్గొన్నారు.

## జియో ట్యాగ్ ఏదీ..?

**ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను పట్టించుకోని అధికారులు**
**ఎంపీడీవో కార్యాలయం చుట్టూ చక్కర్లు**



**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చింది. ఇందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం తీసుకొచ్చి ప్రజలకు అండగా నిలిచింది. అయితే అధికారులు విధులు సక్రమంగా నిర్వహించక ప్రభుత్వానికి మచ్చతెచ్చేలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడా మండల కేంద్రంలో లబ్ధిదారుల సమస్యలు పేరుకుపోయాయి. ఆధార్ కార్డులో పేరు కరక్షన్, జియో టాకింగ్, స్థల విస్తీర్ణం ఇలా అనేక సమస్యలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా జియో ట్యాగింగ్ సమస్య తీర్చండి అని అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. కార్యదర్శిని అడిగితే ఏఈ దగ్గరికి పొమ్మని, ఏఈని అడుగుతే ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లాలని చెప్తున్నారు. తీరా అక్కడికిపోతే తమకేం తెలియదంటూ ఎంపీడీవో చేతులెత్తేస్తున్నట్టు లబ్ధిదారులు వాపోతున్నారు. అధికారులే తెలియదని అంటే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. మరి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సమస్యలు ఎవరు పట్టించుకునేది..?

## వృద్ధులకు చేయూత కచ్చితమైన బాధ్యత

పుట్టినవాళ్లెవరైనా వృద్ధులుగా మారడం తప్పదు అనే సత్యాన్ని గ్రహించకుండా వృద్ధులను హింసించడం, ఇతర వేధింపులకు గురి చేయడం, ఆ వృద్ధుల కష్టార్జితాన్ని స్వాధీనం చేసుకొని వాళ్ళను రోడ్లపైన వదిలేయడం లాంటి విపత్కర పరిస్థితులు నేడు అధికం అయ్యాయి. వృద్ధుల పట్ల గౌరవం చూపడం విధేయతను చాటుకోవడమే, ఆస్తులు ఇవ్వలేదని, ఆస్తులు సంపాదించలేదని చులకనగా చూడడం, అసహ్యించుకోవడం , వాళ్ళ బాగోగులపట్ల నిర్లక్ష్యం వహించడం చట్టరీత్య నేరమే అవుతుంది, మానవత్వాన్ని మంటగలపడమే అవుతుంది. మరికొందరు కనిపెంచిన తల్లిదండ్రులను రోడ్ల పక్కన అనాధలుగా వదిలేసి వెళ్తున్న సంఘటనలు కూడా అనేకం ఉన్నాయి. భవిష్యత్తు వాళ్ళు వృద్ధులవుతారనే విషయాన్ని మర్చిపోయి ప్రవర్తిస్తున్నారు. వృద్ధులను చేరదీయాల్సిన మానవత్వాన్ని ఆస్తులు, అంతస్తులు, పంపకాలలో కాలగర్భంలో కలిపేస్తున్న సంఖ్య విపరీతంగా పెరిగిపోతుంది, వృద్ధుల చేతికర్రలా బాధ్యతను తీసుకోవాలి, మేమ్మునము అనే విధంగా వారిని సంరక్షించడం మానవీయకోణంలో సాగాలి. వృద్ధులుగా మారినవారికి చేయుత నివ్వడం కనీసభాధ్యతగా చిన్నప్పటి నుంచే నేర్చుకోవాలి, నేర్పించాలి, వయస్సై పైబడ్డాక ఆలోచనలు వివిధరకాలుగా రూపాంతరం చెందుతాయి. జ్ఞాపకశక్తీ మంగడించదవం వలన వాళ్ళు చేసే చిన్న చిన్న పనులు ఇబ్బందికరంగా మారొచ్చు, మాట్లాడే మాటలు చిరాకును కలిగించేలా ఉండొచ్చు, కానీ వాళ్ళ మానసిక పరిస్థితిని అర్థం చేసుకోవలసిన విచక్షణ ఉండాలి, వృద్ధుల చేష్టలు చిన్నపిలల్లలను పోలి ఉంటాయి, వారిని చిన్నారులుగా చూస్తూ , వాళ్ళ గౌరవం తగ్గకుండా వారికి మారుతున్న

**(ప్రపంచ వృద్యాప్య దినోత్సవం)**



జీవనశైలికి తినే ఆహారం గురించి, వ్యాయామము గురించి ఎప్పటికప్పుడు చెప్తూ వాళ్లలో మార్పును తీసుకవచ్చేలా చేసే పనులు, మాట్లాడే మాటలు ఉండాలి, అప్పుడే వారి మనస్సుకు ప్రశాంతత కలుగుతుంది, వాళ్ళ ఆలోచనలకూ, పనులకు భంగం కలిగించకుండా ఉండగలితే వాళ్లకు ఎలాంటి రుగ్మతలు దరిచేరవు, ఆరోగ్యంగా ఉంటారు. వాళ్ళు తీసుకునే ఆహారం విషయాలలో అధిక ఫైబర్ కలిగిన ఆహారాలు ఇవ్వడం, వేయించిన ఆహారాలకు దూరంగా ఉంచడం, విటమిన్ డి-ఫోర్టిఫైడ్ పానీయాలు, హైడ్రేటింగ్ ద్రవాలు తాగించడం, మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కీలకం మారుతాయి. వృద్ధులను పట్టించుకోకపోతే వారి ఆస్తి పొందే అర్హత, అనుభవించే హక్కు లేదని భారత ప్రధాన న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది, వృద్ధుల పట్ల వేధింపులు ఎవ్వరు చేసిన చట్టరీత్య కచ్చితమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి. అయినా వృద్ధుల హక్కుల గురించి వృద్ధులకు ఇప్పటికి అవహగానా లేకపోవడం బాధాకరమైన విషయం, వృద్ధుల కోసం ప్రత్యక సెల్ ఏర్పాటు చేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉంది. వృద్దులకు కల్పిస్తున్న రాయితులు, వారికి ఇస్తున్న ప్రాముఖ్యత వారికి తెలియజేయాల్సిన బాధ్యత యువత, స్వచ్చంద సంస్తలపైనా ఉంది. వృద్ధుల కోసం ప్రభుత్వం ఒక టోల్ నెంబర్ కేటాయించి వారి ఫిర్యాదుల పట్ల ఎప్పటికప్పుడు నిరంతరం వాళ్ళ సమస్యలను తెలుసుకొని, తగిన చర్యలు తీసుకునేలా పర్యవేక్షణ చేయగలిగితే వృద్దులకు భరోసా లభిస్తుంది, వారి జీవనప్రయాణం సురక్షితంగా కొనసాగుతుంది.

**వై.సంజీవ కుమార్,**
ఫౌండర్,
ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్.
**9393613555, 9493613555**



# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్స్‌లు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్స్‌ల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ముల్లి పావని జంగయ్య యాదవ్.



**ఘట్కేసర్ సెప్టెంబర్,30 (జనం సాక్షి) :** ఘట్కేసర్ మున్సిపల్ విలీన గ్రామాలు ఎదులాబాద్, అంకుశాపూర్ ఘనపూర్ లో ప్రతిష్ట చేసిన అమ్మవారి మండపాలను దర్శనం చేసుకొని బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. బతుకమ్మ వేడుకల్లో చివరి రోజు 'సద్దుల బతుకమ్మ' లేదా 'పెద్ద బతుకమ్మ'గా గౌరమ్మను ఆరాధిస్తారు. ఈ ఏడాది ఆశ్వయుజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) తిథి సోమ, మంగళవారాల్లో ఉండడంతో... కొన్ని ప్రాంతాల్లో సోమవారం, మరికొన్ని చోట్ల మంగళవారం సద్దుల బతుకమ్మను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెద్ద పళ్ళెంలో గుమ్మడి ఆకులు, రంగులు అద్దిన గునుగు పూలు, తంగేడు, ఇతర రంగురంగుల పూలతో బతుకమ్మను పేరుస్తారు. సద్దుల ను నైవేద్యం పెట్టి, పూజలు చేస్తారు. అనంతరం రాత్రి వరకు ఆటపాటలతో అమ్మవారిని కొలిచి, బతుకమ్మలను నిమజ్జనం చేస్తార ని తెలుపుతూ అక్క చెల్లెలు ఆట పాటల లో ఎన్ని బాధలు ఉన్న ఇలా అందరితో కలిసి ఆడటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో కీసర గుట్ట ఆలయం ధర్మకర్త అమర్ గారు, సీనియర్ నాయకులు కందుల కుమార్, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, మాజీ సర్పంచ్ వేముల మమతా మహేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, మాజీ వార్డు సభ్యులు వెంకట నారాయణ, వేముల పరమేష్ గౌడ్, విశ్వనాథ్, రాజేందర్, యుగేందర్, వివిధ హోదాలో ఉన్న నాయకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించిన కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి



**మహేశ్వరం,సెప్టెంబర్30(జనం సాక్షి):** కందుకూరు ఆర్డీవో డివిజన్ పరిధిలో జరిగే జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలు,పోలింగ్,ఓట్ల లెక్కింపు పైన పలు శాఖల అధికారులతో మంగళవారం కందుకూరు ప్రజా పరిషత్ కార్యాలయంలో కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. జెడ్పిటిసి,ఎంపీటీసీ ఎన్నికల అంశాలపైన అధికారులకు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి అవగాహన కల్పించారు.ఓటరు జాబితా,ఓట్ల లెక్కింపు కేంద్రాలు గురించి చర్చించారు.ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను నిర్వహించాలన్నారు.అనంతరం కందుకూరు డివిజన్ పరిధిలోని జెడ్పీటీసీ స్థానాలకు రిటర్నింగ్ అధికారులను ప్రకటించారు.మహేశ్వరం రిటర్నింగ్ అధికారిగా సురేష్,కందుకూరు రిటర్నింగ్ అధికారిగా సుధారాణి, ఆమనగల్ రిటర్నింగ్ అధికారిగా శోభారాణి,కడ్తాల్ రిటర్నింగ్ అధికారిగా శేషరాము, తలకొండపల్లి రిటర్నింగ్ అధికారిగా అనిల్ కుమార్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్ కు సంబంధించిన తహశీల్దార్,ఎంపీడీవోలు,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ శాఖ ఎండీ ఆలోని కుమార్‌ను కలిసిన కొండపల్లి రాములు



**మహేశ్వరం,సెప్టెంబర్30(జనంసాక్షి):** బీసీ సంక్షేమ శాఖ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలోని కుమార్ ను మంగళవారం హైదరాబాద్ లోని బీసీ సంక్షేమ శాఖ కార్పొరేషన్ కార్యాలయంలో అఖిల భారత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కొండపల్లి రాములు మర్యాద పూర్వకంగా కలిశారు.రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పలు విషయాలను ఆలో కుమార్ దృష్టికి కొండపల్లి రాములు తీసుకొచ్చారు.ఈ విషయంపై ఆలోని కుమార్ స్పందిస్తూ రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కొండపల్లి రాములుకు సూచించారు.ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు దాసరి రాములు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు దసరా కానుకగా నిత్యవసర సరుకులు

**కొడంగల్ సెప్టెంబర్ 30 (జనం సాక్షి):** అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు దసరా కానుకగా నిత్యవసర సరుకులతో పాటు వస్త్రాలు నోటి పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.కొడంగల్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందినటువంటి తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రవీంద్ర యాదవ్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, ఫౌండర్ ప్రవీణ్ సమక్షంలో నిత్యవసర సరుకులతో పాటు పండగ కానుకగా నూతన వస్త్రాలను అదేవిధంగా విద్యా బోధనకు సంబంధించినటువంటి నోటి పుస్తకాలను అందజేశారు. ఫౌండేషన్ సమక్షంలో చేస్తున్నటువంటి సేవ కార్యక్రమాలను మరో మారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. మానవసేవే మాధవసేవా అని ప్రతి ఒక్కరూ సేవా భావంతో కలిగి ఉండాలని, దిక్కు ముక్కు లేనివారికి సేవ చేయడం భగవంతుడు కల్పిస్తున్న అటువంటి ఈ సేవ ఎంతో అదృష్టమైందని అన్నారు. సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేయడంపై అమ్మ నాన్న ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక సభ్యులు బాకారం చంద్రశేఖర్, గౌరారం గోపాల్, నవీన ఆదర్శ కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ నరేష్, కొడంగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, సనాతన ధర్మ పరిరక్షణ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ గుప్తా, మిఠాయి రాజులతో పాటు అమ్మానాన్న ఫౌండేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పూజలందుకుంటున్న దుర్గామాత

**మొయినాబాద్ సెప్టెంబర్ 30 జనంసాక్షి :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని దేవాలయాల్లో, వాడవాడల్లో వెలిసిన దుర్గామాత భక్తులచే పూజలందుకుంటున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు గజ లక్ష్మిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సింహాలు ఉప సర్పంచ్ మాజీ మాడి దయాకర్ రెడ్డి వడ్ల రమేష్ సిద్ధి వినాయక, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములకు రుణాలు ఇవ్వం

- సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలి
- అర్హులైన రైతులందరికీ దశలవారీగా రుణమాఫీ
- ఎఫ్ఎస్‌సీఎస్ ఛైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి



**పెద్దేముల్, సెప్టెంబర్ 30(జనం సాక్షి):** అసైన్డ్ భూములకు రుణాలు ఇవ్వబోమని ఎఫ్ఎస్‌సీఎస్ ఛైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం సొసైటీ కార్యాలయంలో 49వ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పెద్దేముల్ సొసైటీ ప్రస్తుతం లాభాల బాటల్లో నడుస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధరణిలో మార్టిగేజ్ అయితేనే సంఘ సభ్యులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సొసైటీలో ఆన్‌లైన్ విధానంను అందుబాటులోకి తెస్తామని తెలిపారు. రైతుల సౌలభ్యం కోసమే సంఘాన్ని ఏర్పాటు చేశారన్నారు. సొసైటీలో కంప్యూటరైజ్డ్ సేవలు అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు. త్వరలో సొసైటీలో సేవలన్ని ఆన్‌లైన్ విధానం అందుబాటులోకి తెస్తామని తెలిపారు. సొసైటీ పరిధిలో రుణాలు పొందలేని అసైన్డ్ భూముల రైతులు సొసైటీలో ఎన్‌ఓసీ ప్రతిని తీసుకొని ఇతర బ్యాంకుల్లో రుణాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ సంగారెడ్డి, డైరెక్టర్లు రవిశంకర్, దస్తప్ప, గోపాల్, సీఈఓ మురళీ, రైతులు ప్రకాశం, ఉపేందర్ రావు, కిషన్ రావు, డబ్బుల నర్సింహులు, సొసైటీ సిబ్బంది బి.పెంటయ్య, ప్రవీణ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ విజేతకు కురువ క్రాంతి కుమార్‌కు కురువ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం.



**తాండూరు సెప్టెంబర్ 30(జనంసాక్షి) :** నియోజకవర్గ కుర్వ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప స్వామి సమావేశ భవనంలో మంగళవారం గ్రూప్ వన్ విజేత కురువ క్రాంతికి కి ఘనంగా సన్మానం చేశారు. మూడున్నర లక్షల మంది విద్యార్థులతో పోటీపడి గ్రూప్ వన్ ఎంపీడీవో ఉద్యోగం సాధించినందుకు పలువురు ప్రశంసించారు. ప్రముఖ న్యాయవాది గోపాల్ కుమారుడు కురువ క్రాంతి విజయం చదువును నమ్ముకుని జీవితాన్ని కొనసాగిస్తున్న వారికి ఆదర్శం కావాలని పలువురు సూచన చేశారు. బీద ప్రజలకు సేవ చేసే విధంగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలన్నారు. తమ ఉద్యోగ ధర్మాన్ని క్రమశిక్షణతో నిర్వహిస్తూ ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశించారు. ప్రభుత్వ పథకాలను అట్టడుగు వర్గాల ప్రజలకు చేరవేశ దిశగా అవినీతికి తావు లేకుండా పనిచేయాలన్నారు. ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగాలని కుల దైవమైన శ్రీ బీరప్ప స్వామి ఆశీస్సులు మరియు ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ధైర్యాన్ని ఇచ్చారు.

# ఘనంగా సద్దుల బతకమ్మ సంబరాలు

శామీర్ పేట( జనంసాక్షి) : ఉమ్మడి శామీర్ పేట మండలంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మంగళవారం ఉమ్మడి మండలంలోని తూంకుంట మున్సిపల్, శామీర్ పేట మండలం, మూడు చింతల పల్లి మున్సిపల్ లోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ సంబరాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. గత తొమ్మిది రోజుల నుంచి ఆయా గ్రామాలలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. చివరిరోజు మహిళలు అత్యంత ఉత్సాహంతో, భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. రంగురంగుల పూలతో మహిళలు, యువతులు, చిన్నారులు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మలను తయారు చేసుకొని ఇళ్ల ముందు పెట్టి ఆటాడి అనంతరం ఆయా గ్రామాల్లోని ప్రధాన



కూడలిలో పెట్టి బతుకమ్మ పాటలను పాడుతూ లయబద్ధంగా ఆటలు ఆడారు. అనంతరం చెరువులు, కుంటల వద్ద పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలాడి చెరువుల్లో నిమజ్జనం చేశారు. అనంతరం పసుపు కుంకుమ వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

## ఘనంగా దీపనర్సింలు ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



**తాండూరు సెప్టెంబర్ 30(జనంసాక్షి)**

పట్టణంలోని 9వ వార్డ్ సాయిపూర్ లో మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ .పట్లోళ్ల దీప నర్సింలు ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలను మంగళవారం సాయిపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీపనర్సింలు మహిళలతో కలసి ఆటపాటలతో బతుకమ్మ ఆడిపాడారు.ప్రత్యేక విద్యుత్ వెలుగులు విరజిమ్ముతూ ఏర్పాటు చేసిన రథంలో బతుకమ్మను ఊరేగించారు. .రంగురంగుల దీపాల అలకరణలతో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ ఏర్పాట్లు మహిళలను ఆకట్టుకున్నాయి..ఏటా నిర్వహిస్తున్న విధంగానే ప్రత్యేక గుర్తింపు చాటుకునేల నియోజకవర్గం లోనే పెద్దఎత్తున్న సాయిపూర్ లో పట్లోళ్ల దీప నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో మహిళలు,ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ ప్రముఖులు పాల్గొని తాండూరు పట్టణం మారుమోగేలా బతుకమ్మ ఆడుతూ అంబరనంటేలా అట్టహాసంగా సంబరాలు జరుపుకున్నారు.



## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ముల్లి పావని జంగయ్య యాదవ్

**ఘట్కేసర్ సెప్టెంబర్,30 (జనం సాక్షి) :**

ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ పరిధి రైల్వే రోడ్డు వంతెన నిర్మాణం లో భాగంగా వెంతేన ఇరువైపులా రోడ్డు నిర్మాణం కోసం చేస్తున్న పనుల ను పరిశీలిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ, వంతెన నిర్మాణం లో భాగంగా రోడ్డు ఇరువైపులా రోడ్డు ఏర్పాటు చేయుటకు ప్రారంభించిన పనులని పరిశీలిస్తున్నాం అని అతి త్వరలో దసరా పండుగ తర్వాత వంతెన ఇరు వైపులా హెచ్ డి ఎఫ్ సి అధికారులు రోడ్డు ఏర్పాటు చేస్తారని కావున ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడపొల్ల మల్లేష్ , యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి , అధ్యక్షుడు రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు మోగిన ఎన్నికల నగారా




- బొంరాస్ పేట 35,దుద్యాల మండలంలో 20 గ్రామపంచాయతీలకు ఎన్నికలు
- సర్పంచ్ ఎన్నికలు 3 విడతల్లో నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిర్ణయం
- బొంరాస్ పేట 292,దుద్యాల 166 వార్డులు

బొంరాస్ పేట, సెప్టెంబర్ 30 (జనం సాక్షి): స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో ఎన్నికల నగారా మోగింది. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేయడంతో కొన్ని పోటీ చేద్దామను కున్నా కొందరి ఆశలు ఆవిరి అయిపోయాయి.అనుకున్న రిజర్వేషన్ రాకపోవడంతో నేతలు పదవులపై ఆశలు వదులుకున్నారు. దుద్యాల మండలంలోని 20 గ్రామ పంచాయితీలలో సర్పంచ్ రిజర్వేషన్లు క్రింది విధంగా ఉన్నాయి. రోటిబండతాండ(ఎస్టి మహిళ), చెట్టుపల్లి తాండ( ఎస్టీ జనరల్),ఎక్కచెరువుతాండ( ఎస్టీ జనరల్),సత్తర్ కుంట తాండ( ఎస్టి మహిళ),సాగారంతాండ( ఎస్టీ జనరల్), సంట్రకుంటతాండ( ఎస్టి మహిళ), హంసాన్ పల్లి( జనరల్ మహిళ), ఈర్లపల్లి( జనరల్),దుద్యాల( బీసీ జనరల్),నాజ్ ఖాన్ పల్లి( ఎస్సీ మహిళ),లగచర్ల( బీసీ జనరల్),చిల్ముల్ మైలారం( ఎస్సీ జనరల్), అల్లిఖాన్ పల్లి( బీసీ మహిళ),గౌరారం( జనరల్), హకీంపేట్( బీసీ మహిళ),పోలేపల్లి( జనరల్ మహిళ), కుదురుమల్ల( బీసీ జనరల్), సంగాయిపల్లి( జనరల్), ఆలేడు( బీసీ మహిళ),వాల్యానాయక్ తాండ( ఎస్టీ జనరల్)గా ఉన్నాయి.

బొంరాస్ పేట మండలంలో 35 గ్రామ పంచాయితీలలో సర్పంచ్ రిజర్వేషన్లు క్రింది విధంగా ఉన్నాయి.బాపల్లితాండ( జనరల్ మహిళ), బాపన్ చెరువుతాండ( ఎస్టి మహిళ),బొంరాస్ పేట( జనరల్), బొట్లవాని తాండ( ఎస్టీ జనరల్),బురాన్ పూర్( జనరల్ మహిళ), బుర్రితాండ( ఎస్టి మహిళ), చౌదర్పల్లి( జనరల్),దుప్చర్ల( జనరల్), ఎనమిదితాండ( ఎస్టీ జనరల్), ఏర్పుమళ్ళ( ఎస్సీ జనరల్), గట్టేగానితాండ( ఎస్టీ జనరల్),జానకంపల్లి (బీసీ జనరల్), కాకర్లగండితాండ( ఎస్టీ జనరల్),కట్టుకాలువతాండ(ఎస్టీ మహిళ), కొత్తూరు (ఎస్సీ మహిళ), కుబ్యానాయక్ తండా(ఎస్టీ మహిళ), లింగంపల్లి( బీసీ మహిళ), లోతుకుంటతండా(ఎస్టీ మహిళ), మదనపల్లి(బీసీ జనరల్), మదనపల్లితాండ(ఎస్టీ జనరల్), మహంతిపూర్(బీసీ మహిళ), మేడిచెట్టుతండా(ఎస్టీ జనరల్), మెట్లకుంట(జనరల్ మహిళ), మూడుమామిళ్లతాండ(ఎస్టీ జనరల్), నాగిరెడ్డిపల్లి(బీసీమహిళ),నాందార్ పూర్ (ఎస్సీ మహిళ), రేగడిమైలారం (బీసీ మహిళ), సాలిండపూర్ (ఎస్టీ మహిళ), పాలబాయితండా (ఎస్టీ మహిళ), సూర్యానాయక్ తండా (ఎస్టీ జనరల్), టేకులగడ్డ తండా (ఎస్టీ మహిళ), తుంకిమెట్ల (ఎస్సీ జనరల్), వడిచర్ల (బీసీ జనరల్), వైఎనిమిదితండా (ఎస్టీ జనరల్), ఎన్కేపల్లి (బీసీ జనరల్) గా ఉన్నాయి.



## పూజలందుకుంటున్న దుర్గామాత

**మొయినాబాద్ సెప్టెంబర్ 30 జనంసాక్షి :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని దేవాలయాల్లో, వాడవాడల్లో వెలిసిన దుర్గామాత భక్తులచే పూజలందుకుంటున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు గజ లక్ష్మిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సింహాలు ఉప సర్పంచ్ మాజీ మాడి దయాకర్ రెడ్డి వడ్ల రమేష్ సిద్ధి వినాయక, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో లక్కీడ్రా విజేతకు చెక్ అందజేత



**అల్వాల్, సెప్టెంబర్ 30(జనం సాక్షి):** 29న సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో మచ్చ బొల్లారం 133 డివిజన్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. బతుకమ్మలో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహ బహుమతులు ఇవ్వడం జరిగింది. సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత డాక్టర్ నర్ల సురేష్ లక్కీ డ్రా ద్వారా గెలుపొందిన విజయలక్ష్మికి రూ.5,551 చెక్ అందజేశారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ, “పదేళ్లుగా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తూ మహిళలకు సంతోషాన్ని పంచుతున్నాం. స్త్రీలు ఆనందంగా వేడుకలు జరుపుకునే ప్రదేశాల్లో అమ్మవారి ఆశీస్సులు ఉంటాయి” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పోలీస్ అధికారులు, సురేష్ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ



**శామీర్ పేట (జనంసాక్షి) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేటకు చెందిన గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా అల్వాల్ కు చెందిన ప్రేమ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం, తూముకుంట కు చెందిన మాధవరెడ్డి 25 కేజీల బియ్యం, అలియాబాద్ కు చెందిన సాయి కృష్ణ 25 కేజీల బియ్యం అందజేశారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## రెవిన్యూ శాఖ మంత్రిని కలిసిన జిల్లా నూతన రిజిస్టర్ ఆఫీసర్(డిఆర్) మోనిక రాణి

కుల్కచర్ల, సెప్టెంబర్ 30 (జనం సాక్షి): మండల కేంద్రానికి చెందిన తుప్పలి మోనిక రాణి మేడ్చల్ జిల్లా నూతన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ లో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం రావడం అభినందనీయమని కొనియాడారు.



## అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి



**మరిపెడ, సెప్టెంబర్ 30 ( జనం సాక్షి) :** దుర్గా దేవి అనుగ్రహం ప్రజల అందరిపై ఉండాలని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న అనికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపెల్లి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మరిపెడ మండలంలోని తాళ్ళ ఊకల్ గ్రామంలో శరన్నవరాత్రి దుర్గా దేవి ఉత్సవంలో భాగంగా మండపం వద్ద భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! ముందుగా ఆయన దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ! సనాతన ధర్మంలో అన్నదానానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రశాంత వాతావరణంలో దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్. అఫ్జల్,గ్రామ నాయకులు మచ్చ. మురళి,తప్పట్ల శ్రీనివాస్,గందసిరి వెంకటేష్,రామగాని ఈశ్వర్ గౌడ్,నందరపు సాయిలు,నందరపు ఎల్లయ్య,కారింగుల రవి,తదితరులు పాల్గొన్నారు.

## తీరొక్క పువ్వులు .. గంగమ్మ ఒడికి



**పాపన్నపేట, సెప్టెంబర్ 30 (జనంసాక్షి) :** తీరొక్క పువ్వులతో బతుకమ్మ లను తీర్చిదిద్ది మహిళలు పాటలు పడుతూ కోలాహలంగా బతుకమ్మ లను ఆడారు. పాపన్నపేటలో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుక కన్నుల పండువగా జరిగింది. నీలాగైనీ,కుమ్మరి గైనీ,పాతూరు వీధి,నెహ్రూ విగ్రహం,మర్రి చెట్టు ప్రాంగణంలో బతుకమ్మలను ఒక దగ్గర చేర్చి ఈ పండుగ ను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం పాత చెరువులో గంగమ్మ ఒడిలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## రెండు విడతలుగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 30 :** సిద్దిపేట జిల్లాలో 2 విడతలుగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు సిద్దిపేట కలెక్టర్ హైమావతి తెలిపారు. ఫేజ్-1 అక్టోబరు 23న సిద్దిపేట (ఆర్), అర్బన్, ఎన్ పేట, చిన్నకోడూరు, నంగునూరు, దుబ్బాక, భూంపల్లి, మిరుదొడ్డి, దౌల్తాబాద్, తొగుట, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట, రాయపోల్, 2వ ఫేజ్ 27న గజ్వేల్, జగదేవపూర్, కొండపాక, కెకెపల్లి, ములుగు, వర్గల్, మర్కుక్, హుస్నాబాద్, కొహెడ, బెజ్జంకి, అక్కన్నపేటలో నిర్వహిస్తారు.

## డీజేలు బంద్

మహమ్మదాబాద్ /గండీడ్ (జనంసాక్షి) : నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మహమ్మదాబాద్ గండీడ్ ప్రజలు దుర్గమాత నిమజ్జనాల ఇలాంటి అల్లర్లు జరగకుండా ప్రజలంతా కలిసి మెలిసి ఈ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని, మహమ్మదాబాద్ ఎస్ఐ,శేఖర్ రెడ్డి తెలిపారు.

## అమెరికాలోని డల్లాస్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**అమెరికాలోని డల్లాస్ లో తెలంగాణ మహిళలు ఎంతో పవిత్రంగా భావించి ఆనందంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగను సూర్యాపేటకు చెందిన ఈగా మృదుల బంధు మిత్రులతో కలిసి ఘనంగా నిర్వహించారు.రకరకాల రంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసుకొని బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయంగా ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నట్లు సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలంగాణలో మహిళలు,పిల్లలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొని అందరిని చల్లగా చూడాలని కోరుకుంటారని అన్నారు.వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న చాలా దేశాలలో కూడా తెలంగాణ మహిళలు బతుకమ్మ పండుగను నిర్వహించడం చాలా సంతోషమని తెలిపారు.



## సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 30(జనంసాక్షి):** సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, డిసిపి షేక్ సలీమా, ఏసిపి శుభం లతో కలిసి వరంగల్ పట్టణంలోని ఉర్సు కరీమాబాద్ రంగలీల మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలీల మైదానంలో అంగరంగ వైభవంగా వేడుకలు జరుగుతున్న దృష్ట్యా అవసరమగు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చిత్తశుద్ధితో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, బల్దియా అధికారులు దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అమల్లోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తన నియమావళి

- జిల్లాలో 23 జడ్పీటీసీ, 235 ఎంపీటీసీలకు ఎన్నికలు
- మొదటి విడతలో సూర్యాపేట డివిజన్, 2వ విడతలో కోదాడ, హుజూర్ నగర్ డివిజన్ లో ఎన్నికలు
- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపిటిసి, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించినందున సోమవారం నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలపై మంగళవారం కలెక్టరేట్ లో మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మూడు డివిజన్లలోని 23 మండలాల జడ్పిటిసిలకు,235 ఎంపీటీసీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 486 గ్రామపంచాయతీలకు 4388 వార్డు సభ్యులకు ఎన్నికలు ఉంటాయని తెలిపారు.ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు రెండు విడతల్లో నిర్వహించేందుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, మొదటి విడత సూర్యాపేట డివిజన్ సంబంధించి అక్టోబర్ 9న, 2వ విడత కోదాడ, హుజూర్ నగర్ కు సంబంధించిన ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు.జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు 4403 పోలింగ్ కేంద్రాలు, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు 1272 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 541 పోలింగ్ లొకేషన్లు ఉండగా 340743 మంది పురుష ఓటర్లు,354050 మంది మహిళా ఓటర్లు మొత్తం కలిపి 694815 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు.ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్సులు,పోలింగ్ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.స్టేజి వన్, స్టేజ్ 2 అధికారులకు శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయగా ఆర్ఓ,పీఓ శిక్షణ కార్యక్రమాలు మండలాల వారిగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.మండల స్థాయిలో పిఓ ట్రైనింగ్స్ పూర్తి చేయనున్నామని, ఎఫ్ఎస్టీ ఎస్ఎస్టిని పకడ్బందీగా అమలు చేస్తామన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావలిని కచ్చితంగా పాటించాలని కోరారు.ఎన్నికలకు సంబంధించిన సామాగ్రి ప్రచురించే విషయంలో ప్రింటింగ్ ప్రెస్ లు పూర్తి వివరాలను ప్రదర్శించాలని అన్నారు. మీడియాలో వచ్చే చెల్లింపు వార్తలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.అలాంటి వార్తల వ్యయాన్ని అభ్యర్థి ఖాతాలో ఖర్చుగా చూపించడం జరుగుతుందని, మీటింగ్ లు,ర్యాలీలు, ముందస్తు అనుమతి తీసుకోవాలని, నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యాక ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఎలాంటి ప్రభుత్వ పథకాల మంజూరు, గ్రౌండింగ్, ప్రారంభోత్సవాలు ఉండవని అన్నారు.జిల్లా కలెక్టర్ మొదలుకొని కిందిస్థాయి వరకు అందరు ఎన్నికల కమిషన్ పరిధిలో పనిచేస్తారని చెప్పారు. ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం మొత్తం సంసిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జడ్పీ సిఈఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, నల్గొండ అసిస్టెంట్ డైరెక్టర్, సూర్యాపేట డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా సమాచార ఇంజనీర్ మల్లేశం, డిప్యూటీ సీఈఓ శిరీష, డివిజనల్ పంచాయతీ అధికారి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.